www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 30 మార్చి 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08


## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ గౌతమ్



పాలేరు మార్చి 29(నినాదం న్యూస్): రానున్న లోక్ సభ న్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 సెగ్మెంట్ల వారిగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ల ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు. క్రొత్తగా నియమిస్తున్న రెండో అంతస్తులో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం లు అనువుగా చూసుకోవాలన్నారు.

## భద్రతతో ఉత్పత్తి సాధించుకోవడానికి సమిష్టిగా పనిచేయాలి

# మూగజీవాలకు అందని వైద్యం

- నెలలు గడిచిన తాళాలు తీయని ఆసుపత్రి సిబ్బంది
- జీతాలకే తప్ప వైద్య సేవలు అందించడంలో శ్రద్ధ ఏది..?
- సమయానికి వైద్యం అందక మృత్యువాత పడుతున్న పశువులు



మంథని మార్చి 29 (నినాదం న్యూస్): గ్రామీణ ప్రాంతాలలో సమయానికి వైద్యం అందక పశువులు మృతువుతో పోరాడుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని మారిన రైతులకు అన్యాయం జరుగుతూనే ఉంది. రైతులకు పశు వులు చేదోడు వాదోడుగా పనిచేస్తాయి. ముత్తారం మండల వివిధ గ్రామాలలో పశువులకు సకాలంలో వైద్యం అందడం లేదు. ఈ ప్రాంతాలలో అత్యధికంగా గేదెలు, మేకలతో పాటు 20 వేలకు పైగా మూగజీవాలు మండలంలో ఉన్నాయి. కానీ సరిపడా వైద్య సిబ్బంది లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు.

వివరాలు 2లో

## రోడ్డు వెడల్పులో సహకరించిన వ్యాపారస్తులకు ధన్యవాదాలు

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



2లో

## ఒక్కరిద్దరూ వెళితే ఎలాంటి నష్టం లేదు

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణరావు

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) మానకొండూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభ వించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారితో బీఆర్ఎస్ పార్టీకి నష్టమేమీ ఉండదని జీవీ రామకృష్ణారావు అన్నారు.

2లో



# మూగజీవాలకు అందని వైద్యం

- నెలలు గడిచిన తాళాలు తీయని ఆసుపత్రి సిబ్బంది - జీతాలకే తప్ప వైద్య సేవలు అందించడంలో శ్రద్ధ ఏది..?
- సమయానికి వైద్యం అందక మృత్యువాత పడుతున్న పశువులు

**మంథని మార్చి 29( నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో సమయానికి వైద్యం అందక పశువులు మృతువుతో పోరాదుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని మారిన రైతులకు అన్యాయం జరుగుతూనే ఉంది. రైతులకు పశువులు చేదోడు వాదోడుగా పనిచేస్తాయి. ముత్తారం మండల వివిధ గ్రామాలలో పశువులకు సకాలంలో వైద్యం అందడం లేదు. ఈ ప్రాంతాలలో అత్యధికంగా గేదెలు, మేకలతో పాటు 20 వేలకు పైగా మూగజీవాలు మండలంలో ఉన్నాయి. కానీ సరిపడా వైద్య సిబ్బంది లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. మరోవైపు పశువుల దవాఖానలు దాదాపు పది సంవత్సరాల క్రితం నిర్మించిన నేటికీ అందులోనే చికిత్స చేపడుతున్నారు. పశు సంవర్ధక శాఖలో సిబ్బంది అరకొరగా ఉండడంతో మూగజీవాలకు వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. మరోవైపు సరైన వసతులు లేక పశువుల ఆస్పత్రులు నిరూపయోగంగా మారి, శిథిలావస్థకు చేరి కూలీ దశకు చేరుతున్నాయి. ఆరోగ్యం క్షీణిస్తే సమయానికి ఆరోగ్యం అందక మూగజీవులు మృత్యువాత పడుతున్నాయి. పశు వైద్య ఆస్పత్రిలో వైద్యులు సమయానికి రాకపోవడంతో గంటల పాటు వేచి ఉండవలసి వస్తుందని సిబ్బంది ఆస్పత్రి భవనాలకు ఎప్పుడూ చూసిన తాళాలు వేసి ఉండ దం గమనార్హం. మను షులకు ఏమైనా అయితే ప్రైవేటు ఆసుపత్రికి వెళతారు. మూగజీవాలను ఎటు తీసుకపోవాలని స్థానిక రైతులు ప్రశ్నిస్తు న్నారు. కొన్నిచోట్ల సిబ్బంది ఉన్న దవాఖాన లో సరైన మందులు దొరకక బయట నుంచి తీసుకొ స్తున్నామని చెబుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పశువైద్య సిబ్బంది వారంలో ఒక్కరోజు ఏదైనా ఒక గ్రామంలో పశువులకు వైద్యం చేయవలసి ఉంటుంది. ఆ గ్రామంలో ఒక్కరోజు ముందు పశువుల సిబ్బంది గ్రామానికి వస్తున్నారని చాటింపు చేస్తారు. ఫలితంగా మూగజీవాలకు సంబంధించిన రైతులు మూగజీవాలన్నింటినీ అందుబాటులో ఉంచి వైద్యం చేయించుకునే పరిస్థితి. కానీ వైద్య సిబ్బంది మాత్రం గ్రామాలకు రావడంలేదని అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపించారు.



## భద్రతతో ఉత్పత్తి సాధించుకోవడానికి సమిష్టిగా పనిచేయాలి

### సిఅండ్ఎండి ఎన్ బలరామ్

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 29 నినాదం న్యూస్:** నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం రామగుండం-3 ఏరియా లోని ఓ.సి.-2 ఉపరితల గనిలో పర్యటించారు. దీనిలో భాగంగా ముందుగా వ్యూ పాయింట్ వద్ద ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఉపరితల గనిలో నడుస్తున్న మట్టి, బొగ్గు వెలికితీత పనులను పరిశీలించారు. క్వారీ ని సందర్శించారు. బేస్ వర్క్ షాప్ నందు గల పని స్థలాలను, యంత్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో జరుగుతున్న 3-సీమ్ పంచ్ ఎంట్రీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించినందుకు ఆర్.జి.-3 ఏరియా అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. అలాగే సంస్థ నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో వారితోపాటు డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) జి. వెంకటేశ్వరరెడ్డి, ఆర్.జీ-3 జీ.ఎం. ఎన్.సుధాకర రావు, ఏ.పి.ఏ. జీ.ఎం. కే వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్లు పి.ఎలీషా, సీతారామం, ఎస్ఓటు జీఎంలు జి.రఘుపతి, బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్టు ఇంజనీర్లు టి.రఘురాం, ఎం నాగరాజు, మేనేజర్లు కె.వి.రామారావు, తిరుపతిలతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.



## రోడ్డు వెడల్పులో సహకరించిన వ్యాపారస్తులకు ధన్యవాదాలు : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని మార్చి 29 (నినాదం న్యూస్):** గోదావరిఖని శుక్రవారం లక్ష్మీ నగర్ లో రోడ్డు వెడల్పు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రతి ఒక్క సింగరేణి క్వార్టర్ తిరుగుతూ అదేవిధంగా రోడ్డుపై షాప్స్ పెట్టుకొని జీవిస్తున్న ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని వారికి ధైర్యాన్నిస్తూ సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు,



## ఒక్కరిద్దరూ వెళితే ఎలాంటి నష్టం లేదు

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణరావు



**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్)** మానకొండూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభ వించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారితో బీఆర్ఎస్ పార్టీకి నష్టమేమీ ఉండదని జీవీ రామకృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా వారితో వెళ్లారని, అవకాశవాదులు పదవి కోసమే పార్టీని మారుతారని, నిక్కసాయిన ఐనా బీఆర్ఎస్ కార్యకర్త ఎవరు పార్టీ మారరని అన్నారు. సీట్ల కోసం పార్టీ మారుతున్న వారు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు.కేశవరావు, కడియం శ్రీహరి,దానం నాగేందర్, ఆరూరి రమేష్ లు ఊసరవెల్లి లాగా పార్టీలను మారటం వాళ్లకు అలవాటేనని అన్నారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బోయిన్పల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని ప్రజలను కోరారు.

## జమ్మికుంటలో వాహనాల తనిఖీలు...



**జమ్మికుంట మార్చి 29:(నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జమ్మికుంట పట్టణంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట రోడ్డు రూరల్ సీఐ ఆఫీస్ చౌరస్తాలో జమ్మికుంట సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో వాహన తనిఖీలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ అనుమానాస్పద బండ్లను, మైనర్ పిల్లలను ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన త్రిబుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర మైనారిటీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మర్యాద పూర్వక భేటీ

**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**



**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్ ):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర మైనారిటీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన దీపక్ జాన్‌ని హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. పేద క్రైస్తవులు గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఎదుర్కుంటున్న పలు రకాల సామాజిక ఆర్థిక సమస్యలపై రాబోయే రోజుల్లో దీపక్ జాన్ కార్యాచరణ ద్వారా పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు పరిశీలన చేసిన కలెక్టర్ గౌతమ్



**పాలేరు మార్చి 29(నినాదం న్యూస్):** రానున్న లోక్ సభ న్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శు క్రవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సందర్శించి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూంలు, రిషిష్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 సెగ్మెంట్ల వారిగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ల ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు. క్రొత్తగా నియమిస్తున్న రెండో అంతస్తులో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం లు అనువుగా చూసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూంలకు కిటికీలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్ లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు, అదనంగా కావాల్సిన వాటిఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ లకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడిఓ లను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. కేంద్రీకృత రిషిష్షన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిషిష్షన్ కేంద్రం లో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే భవనంలో 7 సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరగనున్నందున, ఏ సెగ్మెంట్ కు సంబంధించిన ఇవిఎం లు ఆ సెగ్మెంట్ కు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్ ల వారిగా కలర్ కోడ్ తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలని అన్నారు. సెగ్మెంట్లకు సంబంధించి, నామ సూచికలు, బ్యానర్లు, స్టిక్కర్లు, రూట్ మ్యాప్ లు తదితర అన్నిటిపై ఆయా సెగ్మెంట్ కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ సెగ్మెంట్ కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్ కి వెళ్లేలా ప్రవేశం దగ్గర బాధ్యత గల అధికారిని ఉంచి, మార్గదర్శనం చేసేలా చూడాల న్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిక్షణ కు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఎన్నీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరా ల జిల్లా మేనేజర్ శ్రీలత, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖీల్ అకాల మరణం



**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) :** మైనారిటీ సెల్ టౌన్ అధ్యక్షులు సయ్యద్ ఖాజా సైపుద్దీన్ అఖీల్ అకాల మరణం పట్ల జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ , మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటుగా పలువురు జిల్లా నేతలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగల కార్యకర్తగా, మైనారిటీ నాయకుడిగా గుర్తింపు పొందిన సయ్యద్ అఖీల్ మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోవడం బాధాకరమని, యువకుడైన సయ్యద్ అఖీల్ ఈ విధంగా తమకు దూరమవుతారని ఊహించలేదని, అఖీల్ మరణం ఆ కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని, అఖీల్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని ప్రార్థిస్తున్నామని నేతలు తెలిపినారు.

## మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు సయ్యద్ అఖీల్ హఠాన్మరణం

**కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్):** మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు సయ్యద్ అఖీల్ గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. ముకరంపురకు చెందిన అఖీల్ కాంగ్రెస్ పార్టీలో గత పదిహేను సంవత్సరాలుగా చురుకుగా పాల్గొంటున్నాడు. అయిదు సంవత్సరాలుగా మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే అఖీల్ హఠాన్మరణం చెందడం పట్ల మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మేడిపల్లి సత్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అఖీల్ పార్థీవదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సోదరులు విదేశాలలో ఉన్నందున శనివారం మధ్యాహ్నం స్వగ్రామం మనకొండూరులో కార్యక్రమం నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## మామిడాలపల్లిలో పేకాటరాయుళ్ల అరెస్ట్

- చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- వీణవంక ఎస్సై తోట తిరుపతి



**జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్):** వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం సుమారు 4:30 గంటల ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు వీణవంక ఎస్సై తోట తిరుపతి తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతూ పలువురిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. మామిడాల పెళ్లి గ్రామంలో ఎల్మాటి ఆదిరెడ్డి ఇంటిలో కొంతమంది కలిసి పేకాట ఆడుతున్నారనే ఖచ్చితమైన సమాచారం రావడం తో ఎస్ఐ తిరుపతి తన సిబ్బందితో పాటు ఆదిరెడ్డి ఇంటిపై రైడ్ చేసి ఇంటిలో పేకాట ఆడుతున్న ఆదిరెడ్డి తో పాటు కామెడీ ప్రభాకర్ రెడ్డి, రేకుల చంద్రారెడ్డి, మాద నరసింహారెడ్డి, గాలి రాజిరెడ్డి, సింగరేణి లక్ష్మయ్య, బండ రవీందర్ రెడ్డి, మాద సంపత్ రెడ్డి లను అదుపులోకి తీసుకొని పై వారందరూ ఆడుతున్న పేక ముక్కలను, వారి వద్ద లభించిన నగదు 11930 రూపాయలను పంచుల సమక్షములో పంచనామా నిర్వహించుకొని ఆనంతరం అందరిని పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. గ్రామంలో ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే స్టేషన్కు సమాచారం ఇవ్వాలని అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పోడు భూముల్లో ట్రెంచుకు సన్నాహాలు

### భయాందోళనలో పోడు పట్టా రాని రైతులు

**ఆళ్లపల్లి మార్చి 29 నినాదం న్యూస్:** కాచనపల్లి రేంజ్ పరిధిలోని రాయిలంక బీట్ లో కొందరు వ్యక్తులు ఇటీవల కొత్త పోడు కొట్టారనే నెపంతో పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు శు క్రవారం దోజర్లతో ట్రెంచులు కొట్టించడానికి సన్నాహాలు సిద్ధం చేశారు. దాంతో రాయి లంక గ్రామంలోని పోడు పట్టా రాని రైతులు ఆందోళనలో పడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అందరు పోడు రైతులకు ఇచ్చిన విధంగానే పోడు భూములకు పట్టాలు ఇచ్చిన వారిలో రాయిలంక గ్రామస్తులు సైతం చాలా మంది ఉన్నారని చెప్పారు. అందులో గ్రామంలో కొంతమందికి పోడు భూమి ఉన్నదా నికంటే తక్కువగా పట్టా పాస్ పుస్తకాల్లో అధికారులు ఎక్కించారని అన్నారు. మరికొందరికి పోడు భూమి ఒకరిదైతే మరొకరి పేరున పట్టాలు వచ్చాయని తెలిపారు. ఇంకొందరికి పాత పోడు భూమి ఉన్నా కానీ, అసలే పట్టానే రానివారు సైతం ఉన్నారని చెప్పారు. గతంలో ఇదే పోడు పట్టా విషయమై స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికా రులను అడిగితే పోడు భూముల పట్టాల్లో పొరపాట్లు జరిగాయని, తిరిగి వాటిని సవరించి ఇస్తారని, అసలు రానివారికి సైతం పాత పోడు భూమి అయితే వస్తాయని నమ్మబలికారని రైతులు వాపోయారు. ఇంతలో శుక్రవారం ఫారెస్ట్ అధికారులు రాయిలంక పోడు భూముల్లో కొత్త పోడు భూమని సుమారు 14 ఎకరాల ట్రెంచ్ కొట్టేందుకు దోజర్ల సహాయంతో శుభ్రం చేస్తుండం చూస్తుంటే.. ఆ నెపంతో గతంలో పోడు భూములకు పట్టాలు కాని, పేర్లు మారిన పోడు భూమి, ఎక్కువ పోడు భూమి ఉన్నప్పటికీ తక్కువ పట్టా అయిన పోడు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఆ రైతుల భయాలను నిజం చేస్తూ.. పోడు పట్టా రాని పలువురి రైతుల భూమిని సైతం లాక్కోవడానికి ఫారెస్ట్ అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు స్థానికులు ఆరోపించారు.

## ఆర్థిక సాయం చేసిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 29 నినాదం న్యూస్ :** మహాదేవపూర్ మండల కేంద్రంలోని సలేంద్రపు పోచయ్య అనారోగ్యంతో చనిపోవడంతో వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాని పరామర్శించి వారికి 2000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషణ జాడి గట్టయ్య,గడ్డం దుర్గయ్య,జోడు మల్లయ్య, గడ్డం స్వామి,రేగుల భాస్కర్,జోడు మహేష్,అట్టెం రాజేందర్, యూత్ ఇంచార్జ్ చింత కింది రాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీ కేంద్రంపై పోలీసుల దాడులు

- 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- 10 లీటర్ల గుడుంబా స్వాధీనం, మహిళపై కేసు నమోదు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 29 నినాదం న్యూస్:** చిట్యాల మండలంలోని పాశి గడ్డ తండా గ్రామంలో అక్రమంగా నిషేధిత గుడుంబా తయారు చేస్తున్న కేంద్రంపై శనివారం పోలీసులు దాడులు నిర్వహిం చారు ఈ సందర్భంగా 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన లావు ద్యావనక్క అనే మహిళ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం జానీ సిబ్బంది పాల్గొన్నారు.